క్లుప్తంగా

రమేష్‌గౌడ్‌కు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు



అవార్డు అందుకుంటున్న రమేష్‌గౌడ్

తిరుమలగిరి : పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమ గాయకుడు గిలకత్తుల రమేష్‌గౌడ్ శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు అందుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లో ×నింగి నేల నేను సైతం×సంస్థ ఆధ్వర్యంలో అవార్డు అందజేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమ కవి, గాయకుడు దరువు అంజన్న, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ చేతుల మీదుగా మెమోరియల్ అవార్డును అందుకున్నట్లు రమేష్‌గౌడ్ పేర్కొన్నారు.

ఏఎస్ఐ సురేంద్రబాబుకు ఘన సన్మానం



సురేంద్రబాబు దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేటటౌన్ : పోలీసు శాఖలో ఏఎస్ఐ సురేంద్రబాబు 36సంవత్సరాల పాటు సేవలు అందించడం అభినందనీయమని ఎస్పీ కె.నరసింహ అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ సురేంద్రబాబు దంపతులను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, ఏఓ మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణరావు, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ భావాల బాహుబలి శ్రీశ్రీ



శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పూర్వ విద్యార్థి మిత్ర మండలి సభ్యులు

సూర్యాపేట అర్బన్ : అభ్యుదయ భావాల బాహుబలి శ్రీశ్రీ అని సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బయ్యా మల్లికార్జున్ అన్నారు. బుధవారం పట్టణంలో మహాకవి శ్రీశ్రీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. శ్రీశ్రీ రచనలు, సాహిత్యం ప్రజల్లో చైతన్యం, సామాజిక స్పృహ, రాజకీయ పరిజ్ఞానం రేకెత్తించేలా ఉంటాయన్నారు. కార్యక్రమంలో గుండ్ల కొమురయ్య, వీర్లపాటి వెంకన్న, సాంబశివుడు, ఉపేంద్రాచారి, వీరబోయిన భగవాన్, కన్నా యాదవ్, సన్నీ, మిథున్ సాయి, మణి, తపన్ తదితరులు పాల్గొన్నారు.

మొరిశెట్టి కృష్ణమూర్తికి నివాళి



కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్, బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ తండ్రి, ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకుడు మొరిశెట్టి కృష్ణమూర్తి ప్రథమ వర్ధంతిని బుధవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ వేర్వేరుగా పాల్గొని కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. వారి వెంట మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, బొడ్డు రామలింగయ్య, కృష్ణమూర్తి కుమారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

గుంతల రోడ్డుపై వెళ్లేదెలా?



పస్తాల కల్వర్టు వద్ద కంకరతేలి దెబ్బతిన్న రోడ్డు



కంకరలేచి గుంతలమయంగా మారిన లక్ష్మాపురం రోడ్డు

- కంకరలేచి దెబ్బతిన్న పస్తాల-లక్ష్మాపురం బీటీరోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు

నాగారం : మండల పరిధిలోని పస్తాల- లక్ష్మాపురం గ్రామాలకు వెళ్లే బీటీరోడ్డు పూర్తిగా దెబ్బతిని అధ్వానంగా మారింది. లక్ష్మాపురం-కాశీతండా మధ్య, పస్తాల స్టేజీ నుంచి గుండెపురి వరకు బీటీరోడ్డు దెబ్బతిని కంకర తేలడంతో రాకపోకలు సాగించాలంటే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత మూడేళ్లుగా రోడ్డు గుంతలమయంగా మారినా అధికారులు మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. పస్తాల నుంచి గుండెపురి, లక్ష్మాపురం నుంచి కాశీతండా ప్రధాన రహదారి గుండా ప్రజలు నిత్యం వివిధ అవసరాలకు సూర్యాపేట, తిరుమలగిరి, తుంగతుర్తి, నాగారం తదితర గ్రామాలకు వెళ్తుంటారు. లక్ష్మాపురం-కాశీతండాల మధ్య బస్ సౌకర్యం లేకపోగా, పస్తాల, గుండెపురి గ్రామాల మీదుగా కేవలం ఉదయం ఒక బస్సు, సాయంత్రం ఒక బస్సు మాత్రమే వెళ్తుంది. దీంతో ప్రయాణికులు నిత్యం ద్విచక్ర వాహనాలు, ఆటోలలోనే ప్రయాణిస్తుంటారు. రోడ్డు పూర్తిగా కంకర తేలి, అడుగడుగునా గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలు సాగించాలంటే ప్రయాస పడాల్సివస్తుంది.

కల్వర్టు వద్ద నిత్యం ప్రమాదాలు..

పస్తాల స్టేజీ నుంచి గ్రామానికి సమీపంలో ఉన్న కల్వర్టు నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. కల్వర్టుకు ఇరువైపులా ఉన్న రోడ్డు పూర్తిగా దెబ్బతిని భారీగా కంకర తేలి ఉంది. దీంతో వాహనాలు అదుపుతప్పి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పస్తాల, గుండెపురి మధ్య నూతనంగా బీటీరోడ్డు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బీటీరోడ్డును నిర్మించాలి



కాశీతండా నుంచి లక్ష్మాపురం, పస్తాల నుంచి గుండెపురి వరకు వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. ఈ రహదారి గుండా ప్రజలు నిత్యం తిరుమలగిరి, నాగారం, తుంగుతుర్తికి వెళ్తుంటారు. కంకరతేలిన రహదారిపై రాకపోకలు సాగించలేక వాహనదారులు, ప్రయాణికులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పస్తాల నుంచి గుండెపురి వరకు బీటీరోడ్డు నిర్మించి సమస్యను పరిష్కరించాలి.

– మల్లేపాక యాకయ్య, లక్ష్మాపురం, వాహనదారుడు

'పది'లో సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం



ప్రణవి (588), సిటీ టాలెంట్ స్కూల్

సూర్యాపేటటౌన్ : పదోతరగతి పరీక్షా ఫలితాల్లో సూర్యాపేట పట్టణంలోని సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. పాఠశాలకు చెందిన ఎస్.సాయిసృజన 595మార్కులతో జిల్లా స్థాయి ర్యాంకు సాధించినట్లు కరస్పాండెంట్ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. అలాగే ప్రణవి 588, జి.శ్రీజ 583, పి.హర్షిత 581, వై.ప్రజ్ఞారెడ్డి 579, ఎస్.సాయి గోకుల్ 577, వై.శిశిర 577 సాధించినట్లు వెల్లడించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఆర్.ప్రకాష్‌రెడ్డి, ప్రిన్సిపల్ టి.మురళీధర్ విద్యార్థులను అభినందించారు.

సృజన స్కూల్ విద్యార్థుల హవా..

పదోతరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని సృజన కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన కె.లిఖిత 568మార్కులు, టి.సింధుప్రియ 564మార్కులు, జె.హేమ 564, డి.సాయిజగన్ 562 మార్కులు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం శ్రీనివాస్‌రావు, ఎం.రవికుమార్ తెలిపారు.

విద్యాభారతి ప్రభంజనం..

పట్టణంలోని విద్యాభారతి హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ నంద్యాల నరేందర్‌రెడ్డి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ ఫలితాలలో మొదటి స్థానంలో వంశిక శ్రీహరిణి 580 మార్కులు, రెండో స్థానంలో మణికర్ణిక 568 మార్కులు సాధించగా 500 మార్కులకు పైగా ఏడుగురు సాధించినట్లు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ఆత్మకూర్(ఎస్) : ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పంచాయతీ కార్యదర్శి మమ్మద్ షమ్మీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో జై భీమ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జై భీమ్ సోషల్ ఆర్గనైజేషన్ సభ్యులు చెవుల నాగరాజు, బొప్పని అన్వేష్, గోనె లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ ఏర్రోజు ఎల్లా చారి, కళ్లంచర్ల చంద్రయ్య, కటారి శ్రీను, యరగాని శ్రీను, నల్లగొండ నాగయ్య, పెదమర్తి అంజి, ఉమేష్, పొట్ట పెంజర మురళి, లోకేష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఆర్ డీఎస్పీ

చివ్వెంల : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట ఏఆర్ డీఎస్పీ నర్సింహచారి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత గంజాయి, మత్తు పదార్థాల వంటి వ్యసనాలకు బానిసలుగా కావద్దని, చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడుపాలని సూచించా రు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటారన్నారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కని పిస్తే సమాచారం అందించాలన్నారు. గుర్తుతెలి యని వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వరాదని సూచించారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం లేకుండా, ప్రశాంతంగా జీవించాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ వి.మహేశ్వర్, గ్రామ పోలీసు అధికారి ఎస్.లింగయ్య, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు



పెన్‌పహాడ్ : సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ లాలు

పెన్‌పహాడ్ : హక్కులకు భంగం కల్గించే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ లాలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని భక్తాళాపురం గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో కులమతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ కలిసిమెలసి జీవించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలను ఏ ఒక్కరూ కించపర్చినా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. దేవాలయ ప్రవేశానికి అన్ని కులాల వారు అర్హులేనన్నారు. ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టాలతో పాటు ప్రతి అంశంపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ గోపికృష్ణ, ఆర్ఐ అజీజా, కార్యదర్శి శివ ఉన్నారు.

ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

మద్దిరాల : మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో తహసీల్దార్ అమీన్‌సింగ్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు తప్పకుండా తమ ప్రాథమిక హక్కులను పాటించి సమాజం పట్ల గౌరవం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమ, హెడ్ కానిస్టేబుల్ వీరస్వామి, మాజీ సర్పంచ్ బర్పటి ఉపేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్రిక్తతల నడుమ ముగిసిన నరేష్ అంత్యక్రియలు

ఆత్మకూర్ (ఎస్) : మహబూబాబాద్ జిల్లా కురవి సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఆత్మకూర్(ఎస్) మండలం ఏపూరు గ్రామానికి చెందిన రావుల నరేష్(30) అంత్యక్రియలు బుధవారం గ్రామంలో ఉద్రిక్తతల నడుమ ముగిశాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నరేష్ ఏపూరు గ్రామానికే చెందిన ఓ మహిళతో కొంతకాలంగా సఖ్యతగా ఉంటున్నాడు. ఇటీవల ఆ మహిళ మరో వ్యక్తితో సఖ్యతతో ఉండటం నరేష్ గమనించాడు. దీంతో మనస్తాపానికి గురైన నరేష్.. తనను, మహిళను సదరు వ్యక్తి విడదీయాలని చూస్తున్నాడని, తన చావుకు ఆ వ్యక్తే కారణమని సెల్ఫీ వీడియో తీసుకుని రెండు రోజుల కిందట మహబూబాబాద్ జిల్లా కురవి సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టుమార్టం అనంతరం మంగళవారం సాయంత్రం నరేష్ భౌతిక కాయాన్ని గ్రామానికి తీసుకురాగా.. నరేష్ మృతికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, అతడి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు బందోబస్తు నిర్వహించారు. బుధవారం సీఐ రాజశేఖర్‌తో పాటు నలుగురు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నడుమ నరేష్ అంత్యక్రియలను కుటుంబ సభ్యులు పూర్తిచేశారు.

బసవేశ్వరుడు అభ్యుదయ వాది, గొప్ప సంఘ సంస్కర్త



నివాళులర్పిస్తున్న వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : బసవేశ్వరుడు సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించిన అభ్యుదయ వాది, సామాజిక తత్వవేత్త లింగాయత్ విభాగాన్ని స్థాపకుడు, సాధువు, గొప్ప సంఘసంస్కర్త అని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లెం శేఖర్, గౌరవాధ్యక్షుడు వల్లెం ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని శంకర్ విలాస్ సెంటర్ వద్ద వీరశైవ లింగాయత్ బలిజ సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంకురిశెట్టి పరమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సూర సోమేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షురాలు తొగరు ఉప్పమ్మ, నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షుడు ఏడకుల కోటయ్య, జిల్లా మీడియా ఇన్‌చార్జ్ బత్తుల మల్లికార్జున్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వల్లెం శంకర్‌ప్రసాద్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాయకుల పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ



కార్తీక (555), బీసీ గురుకుల



దీక్షిత (534), అనాజీపురం ఆదర్శ పాఠశాల

పెన్‌పహాడ్ : ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదోతరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలోని 8జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ఆదర్శ పాఠశాల, బీసీ గురుకుల, కేజీబీవీ పాఠశాలలకు చెందిన 312మందికి 291మంది విద్యార్థిని, విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ నకిరేకంటి రవి తెలిపారు. మండలంలోని దోసపహాడ్ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థిని కె.కార్తీక 555 మార్కులు, అనాజీపురం ఆదర్శ పాఠశాలలో దీక్షిత 534, కేజీబీవీ పాఠశాలలో ఇ.మణిశా 524 మార్కులు సాధించి మండల టాపర్‌లుగా నిలిచారు. మండల ంలోని లింగాల, భక్తాళాపురం, అనాజీపురం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించారు.



వర్రె శావ్య(562) అర్వపల్లి జెడ్పీ



స్పందన (541) తిమ్మాపురం జెడ్పీ

అర్వపల్లి : పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని వర్రె శ్రావ్య 562 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మండలంలోని తిమ్మాపురం పాఠశాలలో 45మందికి 45మంది ఉత్తీర్ణులయ్యారు. పర్సాయపల్లిలో 4గురికి 4, కొమ్మాలలో 10మందికి 10మంది, కాసర్లపహాడ్‌లో ఒక్కరికిగాను 1, అర్వపల్లి కేజీబీవీలో 43మంది బాలికలకు 43 మంది, జాజిరెడ్డిగూడెం ఎస్సీ గురుకుల బాలికల విద్యాలయంలో 80మందికి 80 మంది ఉత్తీర్ణులయ్యారు. తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని గుండగాని స్పందన 541మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలిచింది. ఆమెను హెచ్ఎం, ఎంఎస్ఓ కుంభం ప్రభాకర్ అభినందించారు.

గురుకుల విద్యార్థుల హవా



సాయిరెడ్డి (570)

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాలలో గురుకుల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండలంలో నాలుగు పాఠశాలల విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించారు. వాటిలో టీజీఆర్ఎస్ జేసీ బాయ్స్ తుంగతుర్తి, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాల తుంగతుర్తి, జెడ్పీహెచ్ఎస్ వెలుగుపల్లి పాఠశాల, శ్రీవిద్యాభారతి ఉన్నత పాఠశాల తుంగతుర్తి ఉన్నాయి. తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ విద్యార్థి కె.సాయిరెడ్డి 570 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు.

సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

నూతనకల్ : పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బుధవారం ఉత్తమ ఫలితాలు సాధించారు. మండలంలోని 7 జెడ్పీ పాఠశాలలు, కేజీబీవీ, రెండు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 273మంది విద్యార్థులకు గాను 271మంది ఉత్తీర్ణత సాధించారు. తాళ్లసింగారం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.పవన్ సూర్య 558 మండల టాపర్‌గా నిలిచారు. మండలంలోని తాళ్లసింగారం, వెంకెపల్లి, మిర్యాల, లింగంపల్లి, పెదనెమిల, కేజీబీవీ, విజయమేరి ఉన్నత పాఠశాల విద్యార్థుల 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ రాములునాయక్ తెలిపారు.



పవన్‌సూర్య (558) తాళ్లసింగారం



చరణ్ (555), నాగార్జున పాఠశాల

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మండలంలో 358మంది విద్యార్థులకు గాను 353మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ వాసం ప్రభాకర్ తెలిపారు. మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థి బి.నందకుమార్ 568 మార్కులతో మండలం మొదటి ర్యాంక్ సాధించాడు. మండలంలోని ఈటూరు, ఫణిగిరి, నాగారం, వర్ధమానుకోట జెడ్పీహెచ్ఎస్‌లతో పాటు, కేజీబీవీ, ఎంజేపీబీటీ, మేరిమథర్ పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.



నందకుమార్, (568) గురుకుల



హర్షవర్ధన్‌రెడ్డి, (551)

తిరుమలగిరి : పదోతరగతి పరీక్షా ఫలితాల్లో బుధవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండలంలోని 8పాఠశాలల్లో 292 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 290 మంది విద్యార్థులు (99శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి ఐ.శాంతయ్య తెలిపారు. మండలంలోని తిరుమలగిరి జెడ్పీ ఉన్నత పాఠశాల, వెలిశాల, తాటిపాముల, తొండ, జలాల్‌పురం, కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. అనంతారం మోడల్ విద్యార్థిని సీహెచ్.సౌమ్యాబాయికి 556మార్కులు, వెలిశాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని స్పందనకు 551మార్కులు, తిరుమలగిరి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ.వైష్ణవికి 549మార్కులు సాధించినట్లు తెలిపారు.



సౌమ్యాబాయి (556) అనంతారం



బొడ్డు స్పందన (551) వెలిశాల

మద్దిరాల 100శాతం ఉత్తీర్ణత



మధుమతి(577) మద్దిరాల గురుకుల



వైష్ణవి(532) కేజీబీవీ మద్దిరాల

మద్దిరాల : పదోతరగతి ఫలితాలలో మండలంలోని మొత్తం 9 పాఠశాలలో 174మంది విద్యార్థులకుగాను 174 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని మహాత్మజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థిని 74 మంది విద్యార్థులకు 74మంది పాస్‌కాగా, అందులో స్నేహిత 580 మార్కులను సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అదే విధంగా మధుమతి 577 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది.

ఆత్మకూర్ (ఎస్)లో 96.37శాతం ఉత్తీర్ణత



అక్షయ్‌కుమార్ (545)

ఆత్మకూర్(ఎస్) : పదోతరగతి పరీక్షల ఫలితాలలో మండలంలో 96.37శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 16పాఠశాలలకు గాను 12పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు చెందిన మంచాల అక్షయ్‌కుమార్ 545మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచాడు.

సత్తాచాటిన మోడల్‌స్కూల్ విద్యార్థులు



ఎ.శ్రీధర్ (577)

తాళ్లగడ్డ (సూర్యాపేట) : మండల పరిధిలోని ఇమాంపేట మోడల్‌స్కూల్ విద్యార్థులు పదోతరగతిలో బుధవారం ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన ఎం.రితికరెడ్డి 586 మార్కులు, జె.ప్రవీణ్ 578, సీహెచ్.ఈశ్వర్ 578, ఎ.శ్రీధర్ 577, పి.శ్రీహర్షిత 576, ఏ.సాయిమాధురి 575 ఉన్నారు.



తేజస్వీని (547)

చివ్వెంల : ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండలంలో 8జెడ్పీ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, గిరిజన ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 326 మంది విద్యార్థులకు గాను 284 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలోని కుడకుడ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తేజస్వీని 547సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మండలంలో వట్టిఖమ్మంపహాడ్, తిమ్మాపురం పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

ఊరూరా బడిబాట

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో బుధవారం జెడ్పీహెచ్ఎస్, ఎస్సీకాలనీ పీఎస్‌ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు బి.శేఖర్, పి.మల్లయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బైక్ దగ్ధం



దగ్ధమవుతున్న బైక్

చివ్వెంల : ప్రమాదవశాత్తు నిప్పంటుకుని బైక్ దగ్ధమైంది. ఈ సంఘటన మండల పరిధిలోని ఐలాపురం గ్రామ శివారులో సూర్యాపేట-ఖమ్మం రహదారిపై బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు ఇద్దరు వ్యక్తులు బైక్ వెళ్తుండగా మార్గమధ్యలో ఐలాపురం గ్రామ శివారులోకి రాగానే బైక్‌లో నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. గమనించిన ఇరువురు బైక్‌ను ఆపి పక్కకు పరిగెత్తారు. దీంతో బైక్‌లో మంటలు వ్యాపించి దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి పరిశీలించారు.

బైకుల అపహరణ కేసులో వ్యక్తికి జైలు

చివ్వెంల : ద్విచక్రవాహనాల అపహరణ కేసులో ఓ వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ సూర్యాపేట జిల్లా కోర్టు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. అపూర్వ రవళి బుధవారం తీర్పు వెల్లడించారు. వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండలంలోని గానుగబండ గ్రామానికి చెందిన పోలేపాక రమేష్ 2024లో సూర్యాపేటలోని పలు ప్రాంతాల్లో మూడు బైక్‌లు, సూర్యాపేట మండల పిల్లలమర్రి స్టేజీ వద్ద ఒక బైక్‌ను అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ పి.వీరరాఘవులు, సూర్యాపేట రూరల్ ఎస్ఐ బాలునాయక్ నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పలువురు సాక్షులను విచారించిన న్యాయమూర్తి పీపీ బి.హేమలతనాయుడు వాదనలతో ఏకీభవిస్తూ నిందితుడికి 8నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. పీపీకి కోర్టు కానిస్టేబుల్స్ ప్రతాప్, శ్రీనివాస్ సహకరించారు.

ఏఆర్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా ప్రమోషన్

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లాలో ఏఆర్ కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న తొమ్మిది మందికి ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా బుధవారం సూర్యాపేట పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రమోషన్ పొందిన కానిస్టేబుళ్లను ఎస్పీ నరసింహ అభినందించారు. ప్రమోషన్ పొందిన వారిలో యాసిన్, వెంకటేశ్వర్లు, శ్రీధర్, నాగేశ్వరరావు, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, సోందసాహెబ్, సుధాకర్, రమేష్‌రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతితో బాధ్యతలు పెరుగుతాయని, బాధ్యతలకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించి సమన్వయంతో ముందుకెళ్లాలని ఆయన సూచించారు.